క్లుప్తంగా

పాతూరికి 'కీర్తి' పురస్కారం



కీర్తి పురస్కారం అందుకుంటున్న పాతూరి మహేందర్ రెడ్డి

సిరిసిల్ల ఎడ్యుకేషన్: పట్టణంలోని శివనగర్ కుసుమ రామయ్య జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పాతూరు మహేందర్ రెడ్డి హైదరాబాద్‌లో బుధవారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందుకున్నారు. చైర్మన్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బుర్ర వెంకటేశం, విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ నిత్యానందరావు చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి పాతూరి చేసిన సేవలు అభినందనీయమని పలువురు తెలిపారు. 1996లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన పాతూరి అంకితభావంతో పనిచేసి విద్యార్థుల సంఖ్యను పెంచారు. సహ ఉపాధ్యాయుడికి అవార్డు రావడంపై జిల్లా ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

కేలోతు తండాను గ్రామ పంచాయతీగా మార్చాలి



మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న గిరిజనులు

వీర్నపల్లి: మండలంలోని కేలోతు తండా గిరిజనులు బుధవారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్క, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. వన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కేలోతు తండాను గ్రామ పంచాయతీగా మార్చాలని శంకర్ నాయక్ తండా, రెడ్డితండా, అజ్మీర తండా, కేలోతు తండాలకు సంబంధించిన తండావాసులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రాథోడ్, గుడి చైర్మన్ అజ్మీర జగన్‌నాయక్, వైస్ చైర్మన్ నరహరి నాయక్, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు కేలూత్ రాజం నాయక్, గంగ్యా నాయక్, రవీందర్ నాయక్, లింబనాయక్, గంగాధర్, రాజేందర్, నరహరి, మహిపాల్, నవీన్, సుధాకర్, ప్రవీణ్, తదితరులున్నారు.

రూ.50వేలు అందజేత



ఇల్లంతకుంట: మండలంలోని పెద్ద లింగాపూర్‌లోని పలు వినాయక మండపాలకు గ్రామానికి చెందిన జితేందర్ గౌడ్ రూ.50 వేలు అందజేశారు. వినాయక మండపాల వద్ద పూజా కార్యక్రమాల నిమిత్తం ఈ మొత్తాన్ని అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు

పెద్ద చెరువుకు మరమ్మతులు



ముస్తాబాద్: ముస్తాబాద్ పెద్ద చెరువులో మరమ్మతు పనులు చేపట్టినట్లు నీటి పారుదలశాఖ ఏఈలు ప్రవీణ్, నవీన్ తెలిపారు. చెరువు మత్తడి దూకుతోందని, బతుకమ్మ పండగ సందర్భంగా రివిట్‌మెంట్ వాల్‌పై ఉన్న చెట్లు తొలగించామన్నారు. చెరువు కట్ట వద్ద రక్షణ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలు ఇటువైపు రావద్దని కోరారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, లష్కర్లు ఉన్నారు.

టీఎల్ఎం మేళా ప్రారంభం



మాట్లాడుతున్న తహసీల్దార్ పుష్పలత

రుద్రంగి: సులువైన రీతిలో విద్యాబోధన చేసేందుకు టీఎల్ఎం అనువుగా ఉంటుందని, రుద్రంగి తహసీల్దార్ పుష్పలత అన్నారు. బుధవారం మండలస్థాయి టీఎంఎల్ మేళాను ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో నట్రాజ్, ఎంఈవో రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు తమ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఎంఈవో రామకృష్ణ మాట్లాడుతూ టీఎల్ఎం వినియోగంపై దృష్టిసారించాలన్నారు.

పంటల నమోదు చేసుకోవాలి

రుద్రంగి: మండలంలోని రైతులు ఏఈవోల వద్ద వానాకాలానికి సంబంధించి పంటల నమోదు చేసుకోవాలని ఏవో ప్రియదర్శిని ఒక ప్రకటనలో బుధవారం కోరారు. పంటల నమోదుతో రైతులకు ప్రభుత్వం అందించే పలు ప్రయోజనాలు పొందవచ్చన్నారు.

తాళం వేసిన ఇళ్లే టార్గెట్

- కొదురుపాకలో వరుస చోరీలు
- ఆందోళన చెందుతున్న ప్రజలు
- అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై



చిందరవందరగా బీరువాలోని వస్తువులు

బోయినపల్లి: కరీంనగర్–సిరిసిల్ల ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ఇటీవల కొదురుపాకలో వరుస చోరీలు జరగడంతో పలువురికి కంటిమీద కునుకు లేకుండా పోతోంది. పాత గ్రామం ఉన్నపుడు ఊళ్లోకి అపరిచిత వ్యక్తి వస్తే అనుమానించి వాకబ్ చేసేవారు. ఇపుడు ఆర్‌అండ్ఆర్ కాలనీ రోడ్ సైడ్ కావడంతో ఎవరు వస్తున్నారో.. ఎవరు పోతున్నారో అర్థం కావడం లేదని పలువురు వాపోతున్నారు. వరుస చోరీలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మూడు రోజులు వరుస చోరీలు

కొదురుపాకలో ఆగస్టు 28న అర్ధరాత్రి నాగుల లక్ష్మీరాజం, ధ్యావనపల్లి సుధాకర్ రావు ఇళ్లలో దొంగతనం జరిగింది. లక్ష్మీరాజం ఇంట్లో 30 తులాల వెండి కాలి పట్టీలు, ధ్యావనపల్లి సుధాకర్ రావు ఇంట్లో తులం బంగారు గుండ్లు, అరతులం కమ్మల జతలు, 20 తులాల వెండి కాలిపట్టీలు ఎత్తుకెళ్లారు. ఆగస్టు 29న ఇదే గ్రామానికి చెందిన మైలారం శ్రీనివాస్ ఇంట్లో 15 గ్రాములు సత్యనారయణస్వామి బంగారు ప్రతిమను దొంగలు ఎత్తుకెళ్లారు. ఆగస్టు 30న రాత్రి వినాయక మండపాల వద్ద మూడు ఆంప్లీఫైర్లు, రెండు సౌండ్ బాక్స్‌లు ఎత్తుకెళ్లారు. మూడు రోజులు వరుసగా మూడు దొంగతనాలు జరగడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. తాళం వేసిన ఇళ్లలోనే చోరీలు జరగడం గమనార్హం.

గొర్రెలు, విద్యుత్ వైర్లు చోరీ

కొదురుపాకకు చెందిన పెంజర్ల తిరుపతి, మల్యాల బాలయ్య, ఎల్లయ్య గొర్రెలను మేపి కాలనీ శివారులో గొర్రెల మందలో రాత్రి గొర్రెలు తోలుతారు. జూలై 14న పై వారికి చెందిన సుమారు 40 గొర్రెలు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గొర్రెల దొంగల ఆచూకీ ఇప్పటికి తెలియడం లేదు. కొదురుపాక పరిసరాల్లోని విద్యుత్ పోళ్లకు ఉన్న విద్యుత్ వైరు చోరీ చేస్తున్నారు. గత ఏప్రిల్ 16న వైకుంఠధామం, కేడీసీసీ బ్యాంకు పరిసరాల్లో, ఆగస్టు 18న నూతన ఆలయం సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాల వైరు చోరీచేశారు. గతంలో సైతం పలుసార్లు విద్యుత్ వైర్లు చోరీ జరిగిన సంఘటనలున్నాయి. ఒక్క కొదురుపాకలోనే వరుస చోరీలపై కొందరు రెక్కీ నిర్వహించి దొంగతనాలకు పాల్పడినట్లు భావిస్తున్నారు.

అనుమానితులపై సమాచారం ఇవ్వాలి



చోరీలు అరికట్టేందుకు పెట్రోలింగ్ తీవ్రతరం చేస్తున్నాం. నిత్యం వాహనాల తనిఖీ చేస్తున్నాం. వివిధ చోట్లలో తనిఖీలు చేపడుతున్నాం. సంఘటనా స్థలాల్లో ఫింగర్ ప్రింట్లు సేకరిస్తున్నాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమానితుల కదలికలు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలి.

– రమాకాంత్, బోయినపల్లి ఎస్సై

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



షాదీ ముబారక్ చెక్కు అందిస్తున్న నాయకులు

గంభీరావుపేట: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసీ చైర్‌పర్సన్ కామిరిశెట్టి విజయ అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 94 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మారుతిరెడ్డి, సెస్ మండల డైరెక్టర్ గొరినేని నారాయణరావు, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు హమీద్, ఏఎంసీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సమ్మె



సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు

ఇల్లంతకుంట: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల గ్రామ పంచాయతీల కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ముందు ఒకరోజు సమ్మెచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రతీనెల వేతనాలు సక్రమంగా అందించాలని కోరుతూ దాదాపు 50 మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో శశికళకు వినతి పత్రం అందజేశారు. మండల సఫాయి కార్మికుల అధ్యక్షుడు వర్కోలు మల్లయ్య, ఉపాధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి చాతర్ల బాబు, ఎల్లయ్య, పద్మ, కనకవ్వ, పోశవ్వ, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌కు తరలివెళ్లిన బీజేపీ నాయకులు



చందుర్తి : తరలివెళ్తున్న బీజేపీ నాయకులు

చందుర్తి: కరీంనగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్‌స్థాయి అధ్యక్షులు, కార్యదర్శుల సమ్మేళనానికి మండలంలోని బీజేపీ బూత్‌స్థాయి అధ్యక్షులు, కార్యదర్శులు బుధవారం తరలివెళ్లారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, కేంద్రమంత్రి బండి సంజయ్ హాజరుకావడంతో మండల అధ్యక్షులు మోకిలె విజేందర్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, సిర్రం తిరుపతి, పోంచెట్టి రాకేశ్, వెంకట్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సాగర్, గంగాధర్ తదితరులు తరలివెళ్లారు

ఇల్లంతకుంట: నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశానికి ఇల్లంతకుంట బీజేపీ నాయకులు తరలివెళ్లారు. పోలింగ్ బూత్ అధ్యక్షుడు, కార్యదర్శులు, పాల్గొన్నారు. తరలివెళ్లిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు భూమళ్ల అనిల్‌కుమార్, మేకల మల్లేశం, దేశెట్టి శ్రీనివాస్, బత్తిని సాయగౌడ్, అమ్ముల అశోక్, చిమ్మన గట్టు శ్రీనివాస్, ముత్తక్క, తదితరులు వెళ్లారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై లక్ష్మణ్

వీర్నపల్లి: సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వేముల లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాట్సాప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి, గ్రామస్తులు పోలీసులు పాల్గొన్నారు.



అల్లుకున్న నిర్లక్ష్యం

సిరిసిల్ల: ఇది సిరిసిల్ల పట్టణంలోని సిద్ధార్థ కాలనీలోని విద్యుత్ స్తంభం. తీగజాతి చెట్టు ఒక్కటి ఇలా అల్లుకుంది. ఈ అల్లుకున్న తీగజాతి చెట్టుతో విద్యుత్ సరఫరా అంతరాయం కలిగే అవకాశం ఉంది. 'సెస్' అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగను తొలగించి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

ఉచిత వైద్యశిబిరం



వేములవాడరూరల్: మండలంలోని చెక్కపల్లిలో బుధవారం ఎడపెల్లి అపర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ సన్‌రైజ్ ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎడపెల్లి హరీశ్, అనిల్, మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, అఖిల్, సిద్ధు, ప్రణయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల్యమిత్ర ఫౌండేషన్ ఔదార్యం

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన తండ్రి కొడుకులు షేక్ గూడ్ మియా, ఖలీమ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. నిరుపేద కుటుంబం కావడంతో బాల్యమిత్ర ఫౌండేషన్ సభ్యులు రూ.10వేల విలువైన నిత్యావసర సరకులు, రూ.5వేల నగదును కుటుంబ సభ్యులకు బుధవారం అందించారు. ఇక్కడ ఫౌండేషన్ అధ్యక్షుడు చందుపట్ల లక్ష్మారెడ్డి, రాగుల ఎల్లారెడ్డి, గుండారపు వేణురెడ్డి, హైమద్, పల్లె రాజు, బాలకిషన్ గౌడ్, కుమార్, మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ర్యాలీ



ర్యాలీ తీస్తున్న బీజేపీ నాయకులు

తంగళ్లపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలో ర్యాలీ తీశారు. వారు మాట్లాడుతూ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రారావు తొలిసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వస్తున్న నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలుకుతూ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. బీజేపీ నాయకులు ఇటికల రాజు, కోల ఆంజనేయులు, కాసుగంటి రాజు రావు, కర్నె గణేశ్, కోడం భవిత, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం అందజేత

వేములవాడ: ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌కు జిల్లా మున్నూరుకాపు సంఘంలో సభ్యత్వాన్ని జిల్లా అధ్యక్షుడు బొప్పా దేవయ్య, రాష్ట్ర కార్యదర్శి వారాల దేవయ్య, పట్టణ అధ్యక్షుడు కోయినేని బాలయ్య, గౌరవాధ్యక్షుడు బింగి శ్రీనివాస్, నామాల పోశెట్టి బుధవారం అందజేశారు. నాయకులు సారా శ్రీనివాస్, భిక్షపతి, గోలి తిరుపతి, ఎర్రం ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



గంభీరావుపేట: మండలకేంద్రంలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సహకారంతో జెడ్పీ నిధులు రూ.4లక్షల50వేలతో మూడు బోర్లు మంజూరైనట్లు తెలిపారు. సీతారాం బజార్, బ్రహ్మణ వీధి, హనుమాన్ నగర్‌లలో బోర్లు వేసి నీటి ఎద్దడిని నివారించనున్నట్లు తెలిపారు. బోర్ల తవ్వకం పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు అక్కపల్లి బాలయ్య, పెద్దవేని మల్లయ్య తదితరులు ఉన్నారు.

సెస్ ఉద్యోగిపై దాడి

వీర్నపల్లి: మండలంలోని కంచర్లలో అసిస్టెంట్ హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్న రమావత్ శ్రీహరిని అదే గ్రామానికి చెందిన దూది రాజయ్య బుధవారం అసభ్యపదజాలంతో దూషించి కర్రతో దాడి చేసి విధులకు ఆటంకం కలిగించాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ఇంటివద్ద విద్యుత్ బిల్లు రీడింగ్ తీసేందుకు వెళ్లగా అక్కడే ఉన్న దూది రాజయ్య దూషించి కర్రతో దాడిచేశాడని శ్రీహరి వాపోయాడు. అతడిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్సై వేముల లక్ష్మణ్ శ్రీహరిని చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వరి పంట ధ్వంసం



రుద్రంగి: మండలకేంద్రంలో గాజ నర్సయ్యకు చెందిన వరిపొలంపై మంగళవారం అర్ధరాత్రి అడవిపందులు దాడిచేశాయి. దీంతో తీవ్రనష్టం వాటిల్లినట్లు నర్సయ్య తెలిపాడు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరుతున్నాడు.



చందుర్తి: మండలకేంద్రం శివారులోని వేములవాడ –కోరుట్ల ప్రధాన రహదారిని ఆనుకొని వ్యర్థాలు పారబోస్తుండడంతో దారి వెంట వెళ్లే ప్రయాణికులు దుర్వాసన వస్తోంది. వ్యర్థాలను పారబోసేందుకు ప్రభుత్వం డంపింగ్ యార్డులను గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసినా వారికి అవగాహన లేక దారి వెంట వ్యర్థాలను పారబోస్తున్నారు. రహదారి వెంట వ్యర్థాలు పారబోయకుండా చూడాలని వారు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, చందుర్తి, సెల్‌నెం : 9676989692

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

కొనసాగుతున్న గణేశ్ నవరాత్రోత్సవాలు



చందుర్తిలో పూజలు చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్



సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లలో వినాయక మండపం వద్ద కుంకుమపూజలు చేస్తున్న మహిళలు



ముస్తాబాద్‌లో 108 రకాల నైవేద్యాలు



వేములవాడ : పూజల్లో పాల్గొన్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు, నాయకులు



బోయినపల్లి: కృష్ణనగర్ గణపతి వద్ద దీపాలంకరణ

సిరిసిల్లటౌన్/వేములవాడ/ముస్తాబాద్/చందుర్తి/ఇల్లంతకుంట/బోయినపల్లి/రుద్రంగి: సిరిసిల్ల పట్టణంలో గణేశ్ నవరాత్రోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. పలు వినాయక మండపాల్లో బుధవారం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. గాంధీనగర్‌లో మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ దంపతుల ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రెడ్డి యువజన సంఘం తదితర మండపాల్లో అన్నప్రసాద వితరణ చేశారు. వేములవాడ రాజన్న ఆలయంలోని మూల విరాట్టు లక్ష్మీగణపతికి ఆలయ అర్చకులు బుధవారం రాత్రి మహాపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పట్టణంలోని పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏనుగు మనోహర్ రెడ్డి, నాయకులు ఉన్నారు. ముస్తాబాద్ ఆర్యవైశ్య సంఘం మహిళలు గణేశుడికి 108 రకాల మహాప్రసాదాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. సంఘం పట్టణాధ్యక్షుడు కూర సంతోష్, భిక్షపతి, సోమరాజు, బండారి సత్త య్య, శ్రీనివాస్, నార్ల సతీశ్, భవాని, సంధ్య, వరలక్ష్మి, హరిత, హిమబిందు, రుచిత, స్రవంతి, గోదావరి, సరళ, రాణి, శ్రీలత, లావణ్య, విజయ తదితరులు పాల్గొన్నారు. బోయినపల్లి మండల కేంద్రంలోని కృష్ణనగర్, శ్రీనగర్‌కాలనీ, స్కూల్ అడ్డా, బస్టాండ్ ప్రాంతాల్లో గణేశ్ మండపాల వద్ద కుంకుమపూజలు, దీపాలంకరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చందుర్తి మండలకేంద్రంలో కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్తయ్య, దారం చంద్రం మోతె బాబులు పాల్గొన్నారు. మండలంలోని పలు మండపాల వద్ద మహిళలు కుంకుమపూజలు నిర్వహించారు. ఇల్లంతకుంట మండలకేంద్రంలోని లారెన్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలోని వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. గాలిపెల్లి సొసైటీ సర్కిల్ వద్ద మండపంలో కుంకుమపూజలు, అన్నదానం చేశారు. రుద్రంగి మండలకేంద్రంలో మండపాల కుంకుమ పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.

ప్రజా సమస్యలపై సర్వే



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీ కేసీఆర్‌నగర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై సర్వే నిర్వహించనున్నట్లు సీపీఎం నాయకులు తెలిపారు. కేసీఆర్‌నగర్‌లో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి కేసీఆర్‌నగర్‌లో ఇంటింటా సమస్యలు తెలుసుకుంటామన్నారు. సర్వేలో గుర్తించిన సమస్యలపై పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్రవెల్లి నాగరాజు, శ్రీరాముల రమేశ్ చంద్ర, నాయకులు గోవిందు లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా బియ్యం తరలిస్తున్న లారీ సీజ్

తంగళ్లపల్లి: మండలంలోని బస్వాపూర్ శివారులోని రైస్ మిల్‌నుంచి ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని బుధవారం సివిల్ సప్లయ్ అధికారులు సీజ్ చేశారు. సివిల్ సప్లయ్ డీటీ రజిత ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించి ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యం అప్పగించాల్సి ఉండగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. బియ్యం లోడుతో ఉన్న లారీని సీజ్‌చేసి తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



పరామర్శ

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని మారుపాక మాజీ సర్పంచ్ ముడికె చంద్రశేఖర్ తల్లి లచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట నాయకులు తదితరులున్నారు.